క్లుప్తంగా

ఘనంగా వీడ్కోలు సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

సూర్యాపేట రూరల్ : రాయినిగూడెంలోని శాస్త్ర పాఠశాలలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని, నాయకులు వైవీ, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పుట్ట కిషోర్, జీడి భిక్షం, సినీ హీరో ఇంద్రసేన, పాఠశాల చైర్మన్ ఎం. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 3న వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీవిజన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్యపరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్‌కార్డులు తెచ్చుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

చివ్వెంల : చివ్వెంల మండల కేంద్రంలోని గిరిజన బాలికల మినీ గురుకులంలో 2023–24 విద్యాసంవత్సరానికి గానూ ఒకటవ తరగతిలో చేరుటకు గిరిజన బాలికలు దరఖాస్తు చేసుకోవాలని నల్లగొండ రీజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారి కె.లక్ష్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా 2 వతరగతి నుంచి 5 వ తరగతి వరకు మిగిలిన బ్యాక్‌లాగ్ సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు కుల, ఆదాయ, రేషన్, ఆధార్ కార్డులతో పాటు, 2 పాస్ ఫొటోలతో పాఠశాలలో ఈ నెల 4న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. అడ్మిషన్ సంబంధిత కమిటీ సమక్షంలో ఈ నెల 8న లాటరి పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

మెట్ట వరి సాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సభ్యులు

చివ్వెంల : గ్రామాల్లో రైతులు ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఢిల్లీకి చెందిన వరి పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ యోగేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు. ఆరుతడి పంటలతో పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువ అని పేర్కొన్నారు. అదే విధంగా మెట్ట వరి సాగుపై అవగాహన కల్పించారు. చిన్న హార్వెస్టర్‌తో వరికోత కోసే విధానం తెలియజేశారు. రైతులు టెక్నాలజీ విధానం అలవర్చుకొని, యంత్రాల సాగుతో కూలీల ఖర్చు తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట, నల్లగొండ ఏరియా మేనేజర్ రాచకొండ వీరస్వామి, వినిత్, ఎల్.లింగరాజు, హనుమంతరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

4న బహిరంగ వేలం

భానుపురి : పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, పూల అమ్మకానికి, తలనీలాల సేకరణకు ఒక సంవత్సర కాలానికి 4న ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం కార్య నిర్వహణ అధికారి వై.శ్రీని వాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు దేవాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం సెల్ నంబర్ 98660 25576ను సంప్రదించాలని తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

అర్వపల్లి : ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు ఉంటాయని పతాంజలి ఆయిల్‌పామ్ కంపెనీ తెలంగాణ డివిజనల్ మేనేజర్ బి.యాదగిరి అన్నారు. శనివారం అడివెంల, వేల్పుచర్ల గ్రామాల్లో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చని చెప్పారు. నీటి వసతి ఉన్న రైతులు ఒక ఎకరం వరి సాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్‌పామ్ సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌పామ్ కంపెనీ వారిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌పామ్ కంపెనీ మేనేజర్ జె.హరీష్, ప్రాంతీయ అధికారులు శశికుమార్, రంగు ముత్యంరాజు, రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

ప్రమాదకరంగా రహదారులు

- మూలమలుపులు, కంపచెట్లతో ప్రమాదకరంగా పలు రహదారులు
- సూచిక బోర్డుల ఏర్పాటులో నిర్లక్ష్యం
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



మున్యానాయక్‌తండా నుంచి బీబీగూడెం వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



వాల్యతండా - వట్టిఖమ్మంపహాడ్ మధ్య..

చివ్వెంల : మండలంలో పలు గ్రామాలకు వెళ్లె రహదారులు మూలమలుపులతో ప్రమాదకరంగా ఉన్నాయి. కనీసం సూచిక బోర్డులు లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని వాల్యతండా – వట్టిఖమ్మంపహాడ్ గ్రామాల మధ్య, మున్యానాయక్‌తండా – బీబీగూడెం గ్రామాల మధ్య, తిమ్మాపురం – బి.చందుపట్ల గ్రామాల మధ్య, మోదిన్‌పురం – ఖాసీంపేట గ్రామాల మధ్య, లక్ష్మణ్‌నాయక్‌తండా – పులితండా గ్రామాల మధ్య, బి.చందుపట్ల – భీమ్లాతండా గ్రామాల మధ్య, మొగ్గయ్యగూడెం – చందుపట్ల గ్రామాల మధ్య, పిల్లలజగ్గుతండా – జయరాం గుడితండా గ్రామాల మధ్య, పాశ్యాతండా – పోలిమేర సూర్యాతండా గ్రామాల మధ్య రహదారులు మూలమలుపులతో ప్రమాదకరంగా ఉన్నాయి. అంతేకాకుండా రోడ్ల పక్కన ఉన్న ముళ్ల పొదలు భారీగా కమ్ముకుంటున్నాయి. దీంతో రోడ్డు కనిపించక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సింగిల్ రోడ్డు ఉండటం, కంపచెట్లతో దారులు మూసుకుపోతుండటంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంలేదు. మూలమలుపుల వద్ద పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల ఆధ్వర్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్లపై అడ్డంగా కమ్ముకుంటున్న కంపచెట్లను తొలగించాలని ఆయా గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



మండలంలో వివిధ గ్రామాలకు వెళ్లే దారుల్లో మూలమలుపుల ప్రమాదకరంగా ఉన్నాయి. వీటి వల్ల ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. ప్రమాదకరంగా ఉన్న మలుపులను సరిచేయాలి. అప్పటి వరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– కిరణ్‌కుమార్, వట్టిఖమ్మంపహాడ్

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

నూతనకల్ : మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వర్తించారు. స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొని ప్రతిభకనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పు నాగయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం



గ్రామపంచాయతీకి బాడీ ఫ్రీజర్ ఇస్తున్న ఎంపీటీసీ

నూతనకల్ : గ్రామ ప్రజల సౌకర్యార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన పన్నాల అమృతారెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి రూ. 50వేలు వెచ్చించి బాడీ ఫ్రీజర్‌ను గ్రామ పంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. చనిపోయిన మృతదేహాలను భద్రపర్చడం కోసం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఫ్రీజర్‌ను అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ దంపతులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శర్మ, బీఆర్‌ఎస్ మండల నాయకులు మహేశ్వరం మల్లికార్జున్, యాస శ్రీనివాస్‌రెడ్డి, గుండాల లింగయ్య, నకిరేకంటి శంభయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల బతుకులకు భరోసా కరువు



పాదయాత్ర చేస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : తెలంగాణలో పేదల బతుకులకు భరోసా లేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం నాగులపహాడ్, నారాయణగూడెం, దుబ్బగూడెం, దోసపహాడ్, అనాజిపురం గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ మహాపాదయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌ల అసమర్థ పాలనలో ప్రజలకు ఉపాధి కరువైందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులపై ఉన్న మక్కువ పేద ప్రజలపై లేదని ఆరోపించారు. అనంతరం నారాయణగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చిట్యాల సైదులు, నాగులపహాడ్ గ్రామానికి చెందిన మీసాల ఇద్దయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, కొండేటి పవన్, మండలి జ్యోతిపిచ్చయ్య, బెల్లంకొండ శ్రీరాములు, వల్దాసు దేవేందర్, నామా ప్రవీణ్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు సిగ్గుచేటు



ఆత్మకూర్ (ఎస్) : మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా అనర్హత వేటు వేయడం సిగ్గుచేటని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందాల వెంకట్‌రెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీ దేశ సమైక్యత కోసం దేశవ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారన్నారు. అదాని ఆస్తులు, డొల్ల కంపెనీలతో కృత్రిమంగా సృష్టించబడిన సంపదకు మోదీ ప్రభుత్వం అందిస్తున్న సహకారంపై పార్లమెంటులో రాహుల్‌గాంధీ ప్రశ్నించడంతో సమాధానం చెప్పలేక అనర్హత వేటు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తంగెళ్ల లక్ష్మి, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి పాండు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, అరేంపుల రాజు, పచ్చిపాల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి శిగ శ్రీను, కొణతం ప్రతాప్‌రెడ్డి, భూతం లింగయ్య, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తంగెళ్ల వీరారెడ్డి, జామండ్ల సత్యనారాయణ రెడ్డి, కందాల సతీష్ రెడ్డి, మొరపాక లక్ష్మయ్య, మల్లెపాక అనిల్, ఖమ్మంపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే అనర్హత వేటు

అర్వపల్లి : రాజకీయ కక్షతోనే ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా అనర్హత వేటు వేసిందని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. అనర్హత వేటును నిరసిస్తూ అర్వపల్లిలో శనివారం నిరసన కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హాత్ సే హాత్ జోడోయాత్రకు దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి బీజేపీ రాజకీయ కక్ష సాధింపుతో అనర్హత వేటుకు పాల్పడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మొరపాక సత్యం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ పాల్గొన్నారు.

చివ్వెంల : రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్ననాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ వల్ల ప్రజాస్వామ్యం అబాసుపాలవుతుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమీర్, దొనకొండ మహేష్, హరీష్, పాండు నాయక్, మోహన్ బాబు, నాగు, శ్రీను, కోటి, నాగరాజు, శ్రీను, లింగా, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను తొక్కేసే ప్రయత్నం

మద్దిరాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించే గొంతుకలను తొక్కేసే ప్రయత్నం చేస్తున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీపై వేటు ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటని మండిపడ్డారు. ఈ నెల 3న మద్దిరాల మండలంలో తలపెట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథి హాజరవుతారని, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మద్దెల మల్లయ్య, వెంకటవెల్లి వెంకటయ్య, మద్దెల ముత్తయ్య, మద్దెల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలకు పెద్ద పీట వేస్తున్న కేంద్రం



చివ్వెంలలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

తిరుమలగిరి : మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెద్ద పీట వేస్తూ దేశ సంపదను అంబానీ, అదానీలకు కట్టబెడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన జీపు ప్రచార జాతాలో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేక పోయిందని ఆరోపించారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాంబాబు, లక్ష్మి, శంకర్‌రెడ్డి, కడెం లింగయ్య, సోమయ్య, లక్ష్మి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

చివ్వెంల : ప్రజా సమస్యలపై ఈ నెల 5న ఢిల్లీలో చేపట్టే భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సూర్యాపేట నియోజకవర్గవ్యాప్తంగా సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జీపు యాత్ర శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో రాంబాబు, చెరుకు ఎకలక్ష్మి, రాములు, వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : కార్పొరేట్ సంస్థలకు మోదీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచార జాతా శనివారం మండలానికి చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎమ్.రాంబాబు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు కల్లెపల్లి భాస్కర్, వల్లోజు యాదగిరి, వెంకన్న, ఎల్లయ్య, రాములు పాల్గొన్నారు.

నూతనకల్ : ఈ నెల 5న ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు. జీపు ప్రచార జాతా శనివారం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం



మహిళలకు కుట్టు మిషన్ సామగ్రిని అందజేస్తున్న కేవీకే శాస్త్రవేత్త సుగంధి, తదితరులు

పెన్‌పహాడ్ : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం కేవీకే కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు కేవీకే శాస్త్రవేత్త సుగంధి అన్నారు. మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో మహిళలకు రెండు నెలల కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం వారికి కత్తెరులు, ఇతర పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చరర్ లక్ష్మీనారాయణ, శాస్త్రవేత్త కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో అధికంగా పోషకాలు



భానుపురి : ఏరియా ఆసుపత్రి వద్ద వారోత్సవాల్లో సర్టిఫికెట్లు అందిస్తున్న సీడీపీఓ



తిరుమలగిరి : తొండ గ్రామంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీపీ స్నేహలత



నాగారం : లక్ష్మాపురంలో పోషణ్ పక్వాడపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ సుధాకర్



తుంగతుర్తి : గానుగుబండలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



అర్వపల్లి : మాట్లాడుతున్న సర్పంచ్ శేఖర్

భానుపురి : చిరుధాన్యాలతో చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ కిరణ్మయి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి వద్ద ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన పోషణ్ పక్వాడ వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. రోజురోజుకూ మారుతున్న ఆహార అలవాట్ల ప్రభావం చిన్నారులపై పడుతుందని, చిన్న వయసులోనే షుగర్, బీపీ, గుండె జబ్బులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారానికి రెండుసార్లు పచ్చి పెసర్లు, వేరుశనగ తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్నారు. అనంతరం పరిశుభ్రతగా ఉంటూ వయసుకు తగిన బరువు, ఆరోగ్యంగా ఉన్న చిన్నారులను గుర్తించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ, రిటైర్డ్ టీచర్ కె.వీరభద్రం, సూపర్‌వైజర్ ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్లు కుంట్ల సునీత, జి.శారద, గనీష, సరిత, జ్యోతి, ఆయా రేష్మ పాల్గొన్నారు.

15వ వార్డు బాలాజీనగర్‌లో..

చిరు ధాన్యాలను తమ ఆహారంలో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా మంచి పౌష్టికాహారం పొందుతారని 15వ వార్డ్ కౌన్సిలర్ శ్రీ ఎలిమినేటి అభినయ్ అన్నారు. శనివారం బాలాజీనగర్‌లోని విద్యార్థి బంధువు స్కూల్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ –2023 కార్యాచరణలో భాగంగా హెల్తీ బేబీషో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పందిరి జ్యోతి, ఆర్‌పి. ఈశ్వరి, సునీత, ఆయా భాగ్యలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : చిరు ధాన్యాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని, వీటిని తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత అన్నారు. శనివారం తొండ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కైరూన్నీసా, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మాపురం అంగన్‌వాడీ కేంద్రంలో..

నాగారం : చిరు ధాన్యాల్లో అధికంగా పోషకాలు ఉంటాయని సర్పంచ్ కుంటపల్లి సుధాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మాపురం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రక్తహీనతను అధిగమించేందుకు చిరుధాన్యాలు, ఆకు కూరలు, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లితండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది చిరుధాన్యాలు, ఆకుకూరలతో తయారు చేసిన పోషక పదార్థాలను ప్రదర్శించి పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జలగం ఏకస్వామి, అంగన్‌వాడీ టీచర్ మల్లేపాక కవిత, ఏఎన్‌ఎం స్వప్న, ఆయా కుంటపల్లి లింగమ్మ, జాటోతు మేగ్యానాయక్, వెంకటేశ్వర్లు, రాజు, జ్ఞానేందర్, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

అర్వపల్లి : చిరుధాన్యాల్లో అధిక పోషకాలు ఉంటాయని పర్సాయపల్లి సర్పంచ్ పుప్పాల శేఖర్ అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని శనివారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాచకొండ గీతసురేష్, సంఘబంధం అధ్యక్షురాలు ఉమారాణి, పీఎస్ హెచ్‌ఎం కుర్రె శ్రీనివాస్, ఉపాధ్యాయుడు సురేందర్, అంగన్‌వాడీ టీచర్లు కొప్పుల ప్రభావతి, సవిత, వీఓఏ సేను లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోషకాలతో రక్తహీనతను నివారించవచ్చు

తుంగతుర్తి : పోషక పదార్థాలు తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. శనివారం గానుగుబండ, తూర్పుగూడెం గ్రామాల్లో నిర్వహించిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం చిన్నారులతో వెల్‌బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్, సరిత, ఫిరోజ్, కార్యదర్శి కృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు శోభ, జ్యోతి, అంజలి, ఏఎన్‌ఎం నాగలక్ష్మి, రమా తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



తిరుమలగిరిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి ఐ.శాంతయ్య

ఆత్మకూర్ (ఎస్) : పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. శనివారం నెమ్మికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహణలో పాల్గొనే అధికారులు, ఇన్విజిలేటర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్ష కేంద్రాల్లో దాదాపు 460 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని, మొబైల్ ఫోన్లు పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలో జిరాక్స్ సెంటర్లను సైతం మూసివేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెండ్లు శివయ్య, శంకర్ నాయక్, వెంకన్న, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ శ్రీదేవి, శ్రీనివాస్, జాను, ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఈ నెల 3 నుంచి 13వ తేదీ వరకు పది పరీక్షలు జరుగనుండటంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తిరుమలగిరిలో 4 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 630 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు.

సూర్యాపేట రూరల్ : పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. శనివారం యండ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శైలజ, ఎంపీఓ పరంకుశరావు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల ఏర్పాట్ల పరిశీలన

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీఓ జానయ్య, ఎంఈఓ నకిరేకంటి రవి, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



తుంగతుర్తి కేజీబీవీలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న మంగళపల్లి హుస్సేన్

సూర్యాపేటటౌన్ : జిల్లాకేంద్రంలోని ప్రతిభా విద్యానికేతన్ పాఠశాలలో గుర్రం సత్యనారాయణరెడ్డి కుమారుడు సాయికుమార్‌రెడ్డి శనివారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. విద్యార్థులందరూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గొల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు హ్యూమన్ రైట్స్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ శనివారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ నియోజకవర్గ బాధ్యుడు సంతోష్, ఎస్ఓ నాగలక్ష్మి, నవీన్, శ్రీరామ్, అభిలాష్, వంశీ, అనిల్, రవికుమార్, జయరాజ్, వెంకటేష్, వెంకన్న, రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

క్రమశిక్షణతో కూడిన విద్యతోనే సక్సెస్

సూర్యాపేటటౌన్ : క్రమ శిక్షణతో కూడిన విద్యతోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని కాకతీయ హైస్కూల్ చైర్మన్ గుండా హరినారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ హైస్కూల్ వార్షికోత్సవ, కేజీ స్నాతకోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, డైరెక్టర్లు, జీవి, వెంకట్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోడెం నారాయణ మృతికి సంతాపం

మద్దిరాల : గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోడెం నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మహిళ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగఢ అనురాధ కిషన్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఉన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని బీఆర్‌ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యుడు గౌడిచర్ల సత్యనారాయణ అన్నారు. కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై శనివారం మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ యూనియన్ అధ్యక్షుడు బొంకూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి వెంకన్న, మోహన్‌నాయక్, వెంకట్, హన్మంతునాయక్, రాజేష్, యాదగిరి, వీరన్న, రాములు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

తుంగతుర్తి : ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 4, 5 తేదీల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిటుపాక ప్రభాకర్ కోరారు. శనివారం వెంపటి గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగు మురళి, పోలేపాక వెంకన్న, శ్రీనివాస్, కమలాకర్, రమేష్, వెంకన్న, శ్రీకాంత్, అంజయ్య, రాములు పాల్గొన్నారు.

నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి

ఆత్మకూర్ (ఎస్) : ప్రజల పక్షాన నిరంతరం పోరాడిన లింగంపల్లి రాములు జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఎంసీపీఐ (యూ) కేంద్ర కమిటీ సభ్యుడు వరికుప్పల వెంకన్న అన్నారు. శనివారం కందగట్ల గ్రామంలో నిర్వహించిన లింగంపల్లి రాములు 6వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ (యూ) సూర్యాపేట జిల్లా కార్యదర్శి నజీర్, జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరు సోమన్న, వీరపాపయ్య, పేద నర్సయ్య, బచ్చు కోటయ్య, మోరపాక ఉగ్రయ్య, ఓంకార్, వీరయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : వర్ధమానుకోటకు చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఈదుల రమేష్‌చంద్ర తండ్రి ఈదుల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా వర్ధమానుకోట జెడ్పీహెచ్‌ఎస్ 2002–2003 టెన్త్ బ్యాచ్‌కు చెందిన రమేష్‌చంద్ర స్నేహితులు శనివారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.26,000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితుల బృందం పాల్గొన్నారు.